# అభివృద్ధిని కాంక్షిస్తూ బీఆర్ఎస్‌లో చేరికలు

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 21 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని కాంక్షిస్తూ వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 150 మంది యువకులు గులాబీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడ ఖాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి తడక రమేశ్, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, సామల మల్లారెడ్డి, గుండు మధు, కుడికాల అఖిలాబలరాం, దేవరాయకుమార్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశంగౌడ్, సీత శ్రవణ్, నాయకులు కొండమడుగు రోషన్, కిరణ్, సుమన్, యాదగిరి, శేఖర్, యాదగిరి, ఉపేందర్‌రెడ్డి, దశరథ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



బస్వాపురంలో సదర్ ఉత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

# బస్వాపురంలో సదర్ సంబురం

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 21 : మండలంలోని బస్వాపురం గ్రామంలో మంగళవారం రాత్రి సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొలను ప్రవీణ్‌రెడ్డి, ఎడ్ల వెంకట్‌రెడ్డి, సామ రాజేందర్‌రెడ్డి, కుతాడి సురేశ్, వల్లపు విజయ్, దండబోయిన బాలరాజు యాదవ్, యాదవ్, దోసపాటి హరీశ్, ఎలిమినేటి మహేందర్‌రెడ్డి, మోతె మనోహర్, నిర్వాహకులు కరుణాకర్‌యాదవ్, రాసాల చందు, మదపూర్ చాంద్‌యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్లు

భువనగిరి అర్బన్, నవంబర్ 21 : సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపిస్తాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 33వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ అవంచిక క్రాంతికుమార్, నాయకులు భాషబోయిన రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు కొలను ప్రవీణ్‌రెడ్డి, సామ రాజేందర్‌రెడ్డి, కుతడి సురేశ్, కోళ్ల గంగాధర్, కృష్ణ, వల్లపు విజయ్, రాజు, సుజిత్, రాజు, మహేశ్, కుమార్, బాలరాజ్, హరీశ్ పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 21 : ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి 64 మంది సెక్టార్ ఆఫీసర్లకు ఈవీఎం యంత్రాలపై, కమిషనింగ్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీపీ నిర్మల రాజీనామా చేయాలి

- పార్టీ మారడంపై ఎంపీటీసీలు, సర్పంచుల నిలదీత
- ఎంపీపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు, నిరసన

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 21 : పార్టీ మారడంపై భువనగిరి ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామిని ఎంపీటీసీలు, సర్పంచులు నిలదీశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వసభ్య జరిగింది. సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటిస్తుండగా వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు కంచి లలితామల్లయ్య, ఉడుత శారదాఆంజనేయులు ప్రసంగాన్ని అడ్డుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిలిచి, గెలిచి పదవులు అనుభవించి అన్నం పెట్టిన పార్టీకి ద్రోహం చేసి డబ్బుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం దుర్మార్గపు చర్య అని ఎంపీపీని నిలదీశారు. పార్టీ సభ్యత్వానికి, ఎంపీపీ పదవీకి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజీనామా చేశాకే కదలాలని భీష్మించారు. దాంతో ఆగ్రహానికి లోనైన ఎంపీపీ తుక్కాపురం మహిళా సర్పంచ్ నోముల పద్మామహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలపై దురుసుగా ప్రవర్తించారు. అసహనం వ్యక్తం చేస్తూ దాడి చేసేందుకు పూనుకున్నారు.

### క్షమాపణలు చెప్పాలంటూ ఆందోళన

మహిళా ప్రజా ప్రతినిధులపై దాడి చేసేందుకు చూసి, దురుసుగా ప్రవర్తించిన ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, కూనూరు ఎంపీటీసీ పాశం శివానంద్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎంపీటీసీలు, సర్పంచులు వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎంపీపీ కారును అడ్డగించి రోడ్డుపై బైఠాయించారు. రాజీనామా చేయాలంటూ పట్టుబట్టడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనను విరమింపజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు సామల వెంకటేశం, కంచి లలితామల్లయ్య, ఉడుత శారదాఆంజనేయులు. బొక్క కొండల్‌రెడ్డి, సర్పంచులు జక్క కవితారాఘవేందర్‌రెడ్డి, నోముల పద్మామహేందర్‌రెడ్డి, చిందం మల్లికార్జున్, పడాల అనితావెంకటేశ్వర్లు, పసల జ్యోతీఅమృతయ్య, మంజీనాయక్, రాంపల్లి నగేశ్, కడమంచి ప్రభాకర్, గాదె యశోద పాల్గొన్నారు.



ఎంపీపీ నిర్మలను నిలదీస్తున్న బీఆర్ఎస్ ఎంపీటీసీలు, సర్పంచులు



రాజాపేట : సింగారంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తె హర్షితారెడ్డి



ఆలేరు రూరల్ : టంగుటూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



యాదగిరిగుట్ట: బాహుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను గడపగడపకూ వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.



గుండాల : సీతారాంపురంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ మాధవి, బీఆర్ఎస్ నాయకులు



రాజాపేట : రఘునాథపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం) : పుల్లాయిగూడెంలో కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బొమ్మలరామారం : లక్ష్మీతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం) : కూరెళ్లలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం) : తిమ్మాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు